COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

**తేది : 30 నవంబరు, 2022.**

## ఉపాధ్యాయుల అరెస్టులకు ఖండన

రాష్ట్రంలో ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు చెల్లించాల్సిన పిఎఫ్, డిఎ అరియర్స్ తదితర ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలని ఈరోజు విజయవాడ ధర్నాచౌక్‌లో ఉపాధ్యాయులు తలపెట్టిన ధర్నాను అడ్డుకొని అరెస్టు చేయడాన్ని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది.

పిఆర్‌సి చర్చల సందర్భంగా ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు సుమారు 650 కోట్లు మార్చి 2022నాటికి క్లియర్ చేస్తామని మంత్రివర్గం ఉపసంఘం సమక్షంలో ఆర్థిక శాఖ అధికారులు హామీ ఇచ్చారు. కానీ నేటి వరకు పూర్తి బకాయిలు చెల్లించలేదు. మంజూరైన పిఎఫ్, తదితర లోన్లు జమ చేయకపోవడం, సిపిఎస్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వ వాటా చెల్లించకపోవడం, రిటైర్ అయిన వారి బెనిఫిట్స్ చెల్లించకపోవడం తదితర సమస్యలపై యుటిఎఫ్ ఆధ్వర్యంలో శాంతియుతంగా ధర్నా చేస్తున్నారు. పోలీసులు ఈ ధర్నాను అడ్డుకొని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.ఎస్.ఎస్.వి. ప్రసాద్, అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లుతో సహా 250 మందికిపైగా అరెస్టు చేశారు. ముందురోజు జిల్లాల్లో ఉపాధ్యాయులకు నోటీసులు ఇచ్చారు. ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు న్యాయంగా చెల్లించవలసిన బకాయిలు చెల్లించకుండా వారిపై నిర్బంధాన్ని ప్రయోగించడం గర్హనీయం.

అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలి. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం తమ అప్రజాస్వామిక చర్యలు మానుకుని తను హామీ ఇచ్చినట్లుగా ఉద్యోగులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది. ఉపాధ్యాయ, ఉద్యోగుల డిమాండ్స్‌కు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నది.

**(వి.శ్రీనివాసరావు)**

రాష్ట్ర కార్యదర్శి